# ఇచ్చిన హామీలు నెరవేర్చే నాయకుడు కేసీఆర్



కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 3 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు పర్యాయాలలో జరిగిన ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం ద్వారా సీఎం కేసీఆర్ ప్రజాభిమానాన్ని చూరగొన్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో చెప్పని అనేక పథకాలు రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ వంటివి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. ఈసారి మ్యానిఫెస్టోలో పొందుపరిచిన 16 అంశాలు నెరవేరుస్తారనే భరోసా తెలంగాణ ప్రజలలో ఉందని, సీఎం కేసీఆర్ అంటేనే పేదలకు అండ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ హామీ నెరవేర్చలేదని కాలమే చెబుతుందన్నారు. గతంలో అధికారంలో ఉన్న సమయంలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. ఇటీవల కర్నాటక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కాంగ్రెస్ నెరవేర్చలేదని, మరోవైపు తెలంగాణలో హామీల పేరిట ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్‌ను, ఆ పార్టీ హామీలను ప్రజలు నమ్మడం లేదని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో మరోసారి గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజల్లో చక్కటి స్పందన కనిపిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, మాజీ ఎంపీపీ కల్లు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సీనియర్ నాయకుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ వర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంగు సంతోష్, కౌన్సిలర్లు వేముల కిరణ్, ఎదిరె కృష్ణ, మునీర్, బీఆర్ఎస్ నాయకులు అశోక్, మేడిగడ్డ శ్రీనివాస్, రవికుమార్, రాంరెడ్డి, శంకర్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

# వలస పక్షులకు అవకాశం ఇవ్వొద్దు : ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, హాజరైన పార్టీ శ్రేణులు

తాండూరు/ తాండూరు రూరల్, నవంబర్ 3: వలస పక్షులకు అవకాశం ఇవ్వొద్దని, అభివృద్ధి చేసే బీఆర్ఎస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని తాండూరు ఎమ్మెల్యే, అసెంబ్లీ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మెట్రో ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 40 ఏండ్లలో చేయలేని అభివృద్ధి కేవలం రెండేండ్లలో రూ.16 వందల కోట్లకు పైగా నిధులు వ్యయం చేసి పలు పనులు చేసినట్లు గుర్తుచేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేశామని, గతంలో తాండూరు ఎట్లా ఉండేదో? ఇప్పుడు ఎలా ఉందో చూడాలన్నారు. మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే, ఇంతకంటే రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి చేస్తాని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ హామీలన్నీ దొంగ హామీలని విమర్శించారు. బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కేసీఆర్ మరోసారి హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నయూం,పలువురు కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఊపందుకున్న గులాబీదండు ప్రచారం



దోమ: రాకొండ గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న ప్రతిమారెడ్డి



కులకచర్ల :చౌడాపూర్ మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు

దోమ నవంబర్ 3: మండల పరిధిలోని రాకొండ గ్రామంలో పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె గ్రామ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం చేసిన అభివృద్ధిని గుర్తించి విలువైన ఓటును వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, గ్రామ సర్పంచ్ వెంకటమ్మ, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**కులకచర్ల :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పీరంపల్లి గ్రామంలో మండల రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు పీరంపల్లి రాజు, నాయకులు సోమలింగం, కామునిపల్లిలో సర్పంచ్ మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్య ప్రచారాన్ని నిర్వహించారు. అలాగే చౌడాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్తినేని సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అడవివెంకటాపూర్‌లో మండల కోఆప్షన్ సభ్యుడు జుబేర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు

**దౌల్తాబాద్:** బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని జడ్పీటీసీ కోట్ల మహిపాల్, ఎంపీపీ విజయ్‌కుమార్ ఆయా గ్రామాల ప్రజలకు సూచించారు. శుక్రవారం దౌల్తాబాద్, చెల్లాపూర్, దేవర్‌ఫస్లవాద్, సుల్తాన్‌పూర్, లొట్టికుంట తండా,నంద్యాతండా, బాలంపేట తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాండునాయక్,మంజూలాల్ నాయక్, రవి, సూరి,వెంకట్, రమేశ్, బీములు, అంజి తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల నిర్వహణకు
# అందరూ సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్, నవంబర్ 3: ఎన్నికలను సామరస్యంగా నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొడంగల్ పరిధిలోని కస్తూర్‌పల్లి గ్రామ శివారులో, దౌల్తాబాద్ మండలంలోని చంద్రకల్ గ్రామ శివారులో సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజవకర్గ పరిధిలో మొత్తం 275 పోలింగ్ స్టేషన్లు ఉండగా రెండు లక్షల 30వేల 140 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లా పరిధిలో కోస్గి-సంపల్లి, హస్నాబాద్-ఆలేడ్ గ్రామాల శివారుల్లో చెక్‌పోస్టులు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్లు వేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నామినేషన్‌కు సంబంధించిన సందేహాలను తీర్చేందుకు కార్యాలయ ఆవరణలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, సీఐ రాములు తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్ నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నిర్వాహణ ఖర్చులు తదితర అంశాలను పరిశీలించేందుకు గాను శుక్రవారం ఎన్నికల పరిశీలకుడు రత్నాకర్ పట్టణానికి విచ్చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఏ పార్టీ అనుమతులు తీసుకుంది. వాహనాల వాడకం, పార్టీ జెండాలు, తదితర ఇతరత్రా ఖర్చులు వంటి తదితర అంశాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీలార్ విజయ్ కుమార్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

### పరిగి రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని
# సందర్శించిన వ్యయ పరిశీలకులు

పరిగి, నవంబర్ 3: పరిగి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని శుక్రవారం ఎన్నికల వ్యయ పరిశీలకులు మునీష్ రజని సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన పలు వివరాలను రిటర్నింగ్ అధికారి విజయకుమారిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల వ్యయ పరిశీలన తదితర వివరాలు తెలుసుకున్నారు.

## తహసీల్దార్ ఆఫీసు ఎదుట భారీబందోబస్తు

కొడంగల్, నవంబర్3: ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభంతో తహసీల్దార్ కార్యాలంలోని ఎన్నికల కార్యాలయం ముందు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. శుక్రవారం మొదటి రోజు నామినేషన్ ప్రక్రియ ప్రారంభంతో పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వంద మీటర్ల దూరం ఎటువంటి గుంపులు, వాహనాల నిలిపివేత వంటి వాటివి లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి వరకు సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాములు, ఎస్ఐ భరత్‌రెడ్డి పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు

దౌల్తాబాద్, నవంబర్ 3: ఎన్నికలకోడ్ నేపథ్యంలో గ్రామ ప్రజల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు దౌల్తాబాద్ ఎస్ఐ రమేశ్ కుమార్ తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ మండ లంలోని సమస్యాత్మాక గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంతో నిరంతరం నిఘా ఉంటుందనితెలిపారు. .ఏర్పాటు చేసిన సీసీ టీవీలను దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్ నుంచి ఎస్పీ, కలెక్టరెట్ ఆఫీస్‌కు అనుసంధానం చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు వివరించారు.